విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక


అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 330 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 17 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## ఉచిత ఇసుక లక్ష్యం

# దెబ్బతినరాదు


- ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావద్దు
- సామాన్యులకు భారం కాకుండా చూడాలి
- మంత్రులకు సిఎం చంద్రబాబు వార్నింగ్



**అక్షర విజేత, అమరావతి,**

ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక విధానం లక్ష్యం నెరవేరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినా ఇసుక పొందడంలో ఇబ్బందులు పడటంతో పాటు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంత్రమండలి సమావేశంలో చంద్రబాబు ఇసుక విషయంలో సీరియస్ అయినట్లు తెలుస్తోంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచడంతో పాటు ఇంటి నిర్మాణంలో ఇసుక కొనుగోలు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడితే కొందరు దళారులు సామాన్య ప్రజలకు ఇసుకను భారంగా మార్చడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. పది రోజుల్లో మార్పు కనిపిం చాలని, నిజమైన లబ్దిదారుడికి ఉచిత ఇసుక పథకంతో ప్రయోజనం కలగాలని సీఎం పేర్కొన్నారు. ఇసుక రాష్ట్రం లో విరివిగా దొరకాలని, అన్ని అడ్డంకులు తొలగించి సామాన్య ప్రజలకు ఉచిత ఇసుక అందించి

## తిరుమలలో
## ఎడతెరిపి లేని వర్షం



2

**తిరుమల,అక్షర విజేత,**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. వాయవ్య దిశగా గంటకు 10 కిలో మీటర్ల వేగంతో కదులుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. గురువారం తెల్లవారు జామున చెన్నై, నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో దక్షిణి కోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి

## ఉద్యోగాల కల్పనపై
# ఏపీ ప్రభుత్వం ఫోకస్

- ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం



**అక్షర విజేత, అమరావతి,**

సంవత్సరానికి 20 లక్షల ఉద్యోగులు ఇస్తామన్నది.. ఏపీ కూటమి ప్రభుత్వ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీల్లో ఒకటి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అయిపోవడంతో.. ఉద్యోగాల సంగతేంటి అని యువత ప్రశ్నించడం మొదలుపెట్టింది. దాంతో అలర్ట్ అయిన ప్రభుత్వం ఉద్యోగాల కల్పనపై ఎక్కువ ఫోకస్ పెడుతోంది. అందులో భాగంగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో.. దీనిపైనే ప్రధానంగా చర్చించింది.సచివాలయంలో సీఎం చంద్ర బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్త MSME%పాలసీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఏపీలో భారీ సంఖ్యలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలకు ఆమోదం తెలపడంతో.. ఆ రంగాల్లో ఎక్కువగా కంపెనీలూ, స్టార్టప్‌లూ వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే.. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామిక వేత్త అనే అంశంతో ప్రభుత్వం పారిశ్రామిక పాలసీని రూపొందించింది. అందువల్ల ప్రతీ ఇంట్లోనూ ఉండేవారు పారిశ్రామిక వేత్తగా ఎదిగితే, వారే నలుగురికీ ఉద్యోగాలు ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడంతోపాటూ.. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.సీఎం చంద్రబాబు మొదటి నుంచి క్లీన్ ఎనర్జీ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు అమల్లో ఉన్న క్లీన్ ఎనర్జీ విధానాలను ఏపీలోనూ అమలు చెయ్యాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. అందువల్ల 2029 వరకూ ఇలాంటి స్టార్టప్‌లు పెరిగే ఛాన్స్ ఉంది.

2లో

# అభాగ్యుల ప్రాణాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి: ప్రత్తిపాటి

## బాధిత కుటుంబానికి రూ.4 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందించిన ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**

రాష్ట్రంలో ఎంతోమంది అభాగ్యుల ప్రాణాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోంద న్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆస్పత్రులు తిప్పిన పంపిన వైకాపా అయిదేళ్ల పాలనకు పూర్తి భిన్నంగా కోరిన స్వల్ప వ్యవధిలోనే బాధితులకు మానవతా సాయం అందిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును బుధవారం ఓ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. చిలకలూరిపేటకు చెందిన మంచి తిరుమలయ్య, రాజేశ్వరి దంపతుల కవల పిల్లలు అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేయించారు. ఈ మేరకు సీఎం సహాయ నిధి నుంచి రూ.4 లక్షల చెక్కు మంజూరు కాగా దానిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అడిగిన వెంటనే వేగంగా స్పందిస్తూ ఎంతో మంది ప్రాణాలు నిలబెడుతున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. మరీ ముఖ్యంగా గడిచిన నాలుగు నెలల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో విషమ పరిస్థితుల్లో ఉన్న ఎంతోమంది చిన్నారుల



చిరునవ్వులను ఆయన కాపాడారని తెలిపారు. అలా వచ్చిన చెక్కులని బాధిత కుటుంబాలకు అందిస్తున్న సమయంలో ప్రజాప్రతినిధిగా ఉన్నందుకు ఒక మంచి పని చేస్తున్నామని మనసంతా సంతోషం, సంతృప్తితో నిండిపోతుందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# ప్రత్తిపాటి శరత్ జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి పుల్లారావు

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కుమారుడు శరత్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చిలకలూరిపేట తూర్పు మాలపల్లెలో తెలుగుదేశం పార్టీ, టీఎంటీ యూత్ ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కాటూరి వైద్య కళాశాల వైద్యుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి తమ ఇంట్లో పుట్టినరోజు వేడుకలు చేసు కునే అలవాటు ఎప్పుడూ లేదని, శరత్ కూడా ఇండియాలో లేరన్నారు. అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా టీఎంటీ యూత్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గాను పేరుపేరునా వారందరిని అభినందిస్తున్నానని తెలిపారు. ఇక్కడున్న పేదలందరికి కాటూరి వైద్య కళాశాల ఆస్పత్రిలో ఎంటువంటి వైద్యం, శస్త్రచికిత్సలకు ఎంత ఖర్చు అయినా సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు వస్తున్నాయన్నారు. ఈ శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో ఎవరికైనా వైద్యం అవసరమైనా ముందుగానే సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు తీసుకొస్తున్నామని భరోసా ఇచ్చారు. ఇటీవలే వైద్య చికిత్స పొందిన ఒక కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని దరఖాస్తు పంపితే రూ.4 లక్షలు వచ్చాయని తెలిపారు. ఆ చెక్కును కూడా బాధిత కుటుంబానికి అందించా మన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఈ ఉచిత వైద్య శిబిరంలో దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారు ఉన్నా వారందరిని కాటూరి వైద్య కళాశాలలో పూర్తి ఆరోగ్యవంతులుగా చేసేలా సేవలు



అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి కాటూరి సుబ్బారావు, ఆ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు, సిబ్బంది అందరిని పేరుపేరునా అభినందిస్తున్నామని తెలిపారు.

# పల్నాడుకు మరో మహారోడ్డు

**-కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ.881.61 కోట్లు**

**-ఎంపీ లావు కృష్ణ దేవరాయలు**

**- కేంద్ర ప్రభుత్వానికి పల్నాడు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు**

**అక్షర విజేత కొండవీడు, పేరేచర్ల**

పల్నాడు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం మరో మహా రోడ్డు నిర్మాణానికి రూ. 881.61 కోట్లు మంజూరు చేసిందని నరసరావుపేట ఎంపీ, పార్లమెంట్ టిడిపి పక్ష నాయకుడు లావు శ్రీ కృష్ణ దేవరాయలు వెల్లడించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో అయన మాటాడారు. పల్నాడు జిల్లాలోని కొండమోడు – పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రవాణా %౬%రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ రూ. 881 కోట్లు మంజూరు చేశారని ఎంపీ పేర్కొన్నారు. ఈ రహదారిని కేంద్రం ప్రభుత్వంలోని భరత్ మాలా ప్రాజెక్టు నుండి ఎన్ హెచ్ (ఓ ) కిందకు మార్చి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్య మంత్రిగా కొణిజేటి రోశయ్య హయం నుంచి రోడ్డు నిర్మాణం త్వరలోనే అనే ప్రచారం సాగింది, కానీ కార్య రూపం దాల్చలేదు, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ఈ రోడ్డు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం తో పలుమార్లు చర్చించి పట్టు పట్టారు. శ్రీకృష్ణ



దేవరాయలు కృషితోనే జాతీయ రహదారిగా గుర్తింపు పొందిన ఈ రహదారికి ఇప్పుడు మంత్రి నితిన్ గడ్కరీ నిధులు మంజూరు చేశారు. మొత్తం 49.917.కిమీ.దూరం ఉన్న ఈ 4 లైన్ల జాతీయ రహదారి రూ. 881.61కోట్లతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. 2 బై పాస్ రోడ్లు....ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండురుల వద్ద బైపాస్ రోడ్లు నిర్మించనున్నారు

# జలజీవన్ మిషన్ జీవాన్ని కూడా తీసేసిన జగన్ పాలన: ప్రత్తిపాటి

## పల్లె పండగలో భాగంగా మురికిపూడిలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన

**అక్షర విజేత మురికిపూడి**

అప్పులు, అక్రమాలు, ప్రజలకు తిప్పలు తప్ప మరో ఊసులేకుండా సాగిన వైకాపా అయిదేళ్ల పాలనలో జగన్ చివరకు జల్ జీవన్ మిషన్ జీవం కూడా తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు మాజీ మంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. గ్రామాలకు రక్షిత తాగునీటి సరఫరాకు ప్లాంట్ల నిర్మాణం, పైపు లైన్లు, ఇంటింటికీ కుళాయిలు సమకూర్చడం వంటి పనుల పురోగతిలో రాష్ట్రానికి వెనకబడి ఉండడమే అందుకు నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 4నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పల్లెల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా బుధవారం చిలకలూరిపేట మండలం మురికిపూడిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.60 లక్షలతో పీడబ్ల్యూఎస్ పథకం పునరుద్ధరణ, మంచినీటి కుళాయిల ఏర్పాటు , రూ.60 లక్షలతో బైపాస్ రోడ్డు నిర్మాణం, రూ.15 లక్షలతో సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన రాష్ట్రాన్ని రూ. 14 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా పేదలకు మంచినీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేక పోయారన్నారు. ఆ కారణంగానే, చిలకలూరిపేట నియోజకవర్గం, రాష్ట్రం మొత్తం మీద లక్షల సంఖ్యలో ఇంకా ఉచిత రక్షిత మంచినీటి కుళాయిల అందించాల్సిన ఉందని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో ఏ సమస్యా లేనందున త్వరలోనే జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలు చేరు కుంటామని, పల్లె పండుగలో చేపట్టిన అన్ని కార్యక్రమాల ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చు తామన్నారు..



ముందుగా గ్రహించకపోయి బస్సు నిలపకపోయి ఉంటే

# ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసేవి...

# హార్ట్ స్ట్రోక్ తో ఆర్టీసీ డ్రైవర్ మృతి

**అక్షర విజేత కర్లపాలెం**

రేపల్లె నుంచి చీరాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు కర్లపాలెం కి దగ్గరలో ఉన్న ముకుంద టీ స్టాల్ వద్ద బస్సు నడుపుతున్న డ్రైవర్ కు ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో చాకచక్యంతో బస్సును పొలాల్లో దించడం జరిగింది. అనంతరం డ్రైవర్ హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది...



# పల్లె పండుగ కార్యక్రమం

**అక్షర విజేత సొలస**

చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని ఎడ్లపాడు మండలం సొలస గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మద్దూరు శ్రీనివాస్ రెడ్డి మరియు మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కామినేని సాయిబాబా,ఎంపీడీవో హేమలతా దేవి, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఎన్ని సార్లు చెప్పిన పేమెంట్ చేయటం లేదు...

**అక్షర విజేత** ఇది మంచి పద్ధతి కాదు రిపోర్టర్ స్థాయి లో ఉన్న మనం అదర్శంగా ఉండాలి కానీ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. ప్రతీ నెల ఇలాగే చేస్తున్నారు. పేపర్ ప్రింట్ నీ కూడా నిలిపివేయడం జరుగుతుంది. తర్వాత మీరే ఇబ్బందులు పడతారు తర్వాత మీ ఇష్టం. పేమెంట్ చేస్తారు అని ఆశిస్తున్నాం.మీ నిర్లక్ష్యం చూసి స్టేట్ బ్యూరో కూడా మీకు కాల్ చేయడానికి సముఖంగా లేరు... యాజమాన్యంద

## ప్రత్తిపాటి శరత్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచిన

### గణపవరం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు

**అక్షర విజేత గణపవరం**

గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు, లిఫ్ట్ ప్రెసిడెంట్ పెదవల్లి రాము కార్యకర్తలు పెదవల్లి లక్ష్మయ్య ,పెద వల్లి అశోక్, కెల్లంపల్లి పుల్లారావు , రాయపాటి పెద్ద రామయ్య కాట శ్రీను వడ్లమూడి శ్రీకాంత్ , అభిమానులు అందరి తరపున మన యువ నాయకుడు పత్తిపాటి శరత్ బాబు కి జన్మదిన శు భాకాంక్షలుద




# మహిళలను రక్షిద్దాము...

**అక్షర విజేత రాయదుర్గం**

మంగళవారం గుమ్మగట్ట మండలంలోని చదివిద్దామని, మహిళా జాతికి రక్షణ లేకుంటే సృష్టి లో మానవ జాతి లేకుండా పోతుందని పి హెచ్ సి గుమ్మగట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు, గుమ్మగట్ట మహాత్మ గాంధీ జ్యోతి రావు పూలే గర్ల్స్ రెసిడెన్షల్ స్కూల్ నందు బేటీ బచావో బేటీ పడవో కార్యక్రమం ను నిర్వహించారు ఆడ పిల్లలకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతపురం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆడ పిల్లలలకు రక్షణ లేకపోతే మరియు ఆడ పిల్లలకు విద్య అభివృద్ధి లేకపోతే సమాజము అభివృద్ధి అసాధ్యము అని, చిన్న వయస్సులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు మాత శిశు మరణాలు పెరిగి పోతాయని, ఆడ పిల్లలు బాగా చదవాలని తద్వారా ఆరోగ్య వంత మయిన జాతిని నిర్మించుకోవడము సాధ్యమని తెలిపారు,ఆరోగ్య విద్య భోదకులు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, తల్లి కడుపులో ఆడ శిశువు లకు రక్షణ లేకుండా పోతుందని, ఆయన వివరించారు తల్లి గర్భవతి గా ఉన్నపుడు స్కానింగ్ చేయించు కొని ఆడ శిశువు ఉందని తెలుసుకొని అబార్షన చేయించు కొంటున్నారని, తద్వారా ఆడ సంతతి తగ్గుంతుందని, పి సి పి ఎన్ డి టి చట్టము ప్రకారము తల్లి కడుపులో శిశువు లింగ నిర్ధారణ కొరకు స్కానింగ్ చేయడము చట్ట రీత్య నేరము అని, అలాంటివి జరిగితే స్కానింగ్ చేసిన డాక్టర్ పై మరియు సంహరించిన వారిపై జరిమానా మాతో పాటు జైలు అమలు చేస్తారు అని తెలిపారు, ఆడపిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, సి హెచ్ ఓ మురళీధర్, సూపర్వైజర్లు బయమ్మ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు



# ఎస్.ఆర్.కె.ఆర్. టోస్ట్‌మాస్టర్స్ క్లబ్ ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ అవార్డులు...

**అక్షరవిజేత,భీమవరం :**
భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల టోస్ట్ మాస్టర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 126 విభాగంలో ఎస్ ఆర్ కె ఆర్ క్లబ్ కు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ అభినం దించారు. టోస్ట్‌మాస్టర్స్ క్లబ్ డివిజన్ పినాకిల్ అవార్డు, డివిజన్ రిటెన్షన్ క్యాంప్స్ అవార్డు, డిస్ట్రిక్ట్ ఎపిక్ అవార్డు, డిస్ట్రిక్ట్ రిటెన్షన్ ఎక్సలెన్స్ మరియు డిస్ట్రిక్ట్ గోల్డెన్ క్లబ్ అవార్డుతో సహా పలు ప్రతిష్టాత్మక అవార్డులను గత మే నెలలో హైదరాబాదులో జరిగిన డిస్టిక్ 126 కాంపిటీషన్స్ లో ఈ విజయాలను అందుకున్నారు. క్లబ్ సభ్యులు కుమార్ వర్మ పెన్మెత్స జి.వి. కొండా రెడ్డి అత్యుత్తమ ప్రజా సంబంధాల పనికి పి ఆర్ మాస్ట్రో అవార్డును అందుకోగా, ఎస్. శ్రీ సాయి పవన్ , ఎం హరీష్‌లు ఆర్థిక నిర్వహణకు విశేషమైన కృషి చేసినందుకు ఫైనాన్షియల్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.


అవార్డులు అందుకున్న విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మి తదితరులు అభినందించారు.

## గ్రామాలలో ఉపాధి హామీ పనులతో అభివృద్ధి..రూ 80 లక్షల

## వ్యయంతో రెండు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :**
గ్రామాలలో ఎక్కువ మొత్తం ఉపాధి హామీ పనులు చేపట్టి తద్వారా గ్రామాల అభివృద్ధి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం భీమవరం మండలం కొమరాడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ 80 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లు మొత్తం 600 మీటర్ల నిడివి కలిగి నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పూజ చేసి శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున కేటాయించాలని, జిల్లాలో సుమారు 51 కోట్ల విలువ కలిగిన 423 పనులను చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ఉపాది హామీ నిధుల ద్వారా గ్రామాల్లో రోడ్లు సమస్య తీరనున్నట్లు తెలిపారు.





ఎన్ఆర్ జీఎస్ పథకం 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక ఇబ్బంది పడే కుటుంబాలకు వంద రోజులు పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా వచ్చే మెటీరియల్ కాంపోనెంట్ గతంలో 30 శాతం ఉండేదని ఇప్పుడు దానిని 40 శాతానికి పెంచడం జరిగిందని తెలిపారు. పని దినాలు ఎక్కువ కల్పిస్తే అంటే సుమారు ఒక కోటి రూపాయలు పని చేస్తే 40 లక్షలు మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరు అవుతుందని తద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ పల్లె పండుగను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నిర్వహించి, ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలను చేపట్టాలని వారు సూచించినట్లు తెలిపారు. కొమరాడ గ్రామంలో నేడు రూ 80 లక్షల విలువ కలిగిన రెండు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. దీని ద్వారా వచ్చే మెటీరియల్ కాంపోనెంట్ తో రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. కచ్చా డ్రైన్ లు, బోదులు, మురుగు కాలువలు ఉపాధి హామీ పనుల ద్వారా బాగు చేసుకోవాలని, తద్వారా మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందన్నారు. కొమరాడ గ్రామంలో రూ 80 లక్షల విలువైన పనులను చేపట్టడం జరుగుతుందని, ఇంకా నిధులు వస్తే మళ్లీ ఈ గ్రామానికి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు గ్రామాల్లో ప్రతిరోడ్డు సిమెంటు రోడ్డుగా ఉండాలనేది ప్రభుత్వ సంకల్పమని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలు సుమారు కిలోమీటర్ దూరంలో ఉండటంతో పాటు స్థలానికి చేరుకోవడానికి మార్గం ఇబ్బందిగా ఉండడం, సుమారు 10, 15 అడుగులు లోతుగా ఉండడం నిర్మాణాలకు అనువుగా లేని కారణంగా ఈ స్థలాలను రద్దు చేసి వేరే చోట స్థలాల మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. గ్రామంలో ఒక ఎకరం భూమిలో కూడా వరి ఊడిచే పరిస్థితులు లేవని, డ్రైన్లు అన్నీ పూడుకుపోవడంతో ఇబ్బందులు



ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు మేలు జరగాలంటే మేజర్, మైనర్ డ్రైన్ ల ఆక్రమణలను తొలగించి త్రవ్వకం పనులను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా కే సిహెచ్ అప్పారావు, హౌసింగ్ ఈఈ బి వెంకటరమణ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి కె శ్రీనివాసరావు, కొమరాడ సర్పంచ్ రాట్నాల వీరయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు రాట్నాల సత్యనారాయణ స్వామి, మాణిక్యాలరావు, మోకా శ్రీనివాస్, గుడివాడ నారాయణ, బేతపూడి శివ, వబిలిశెట్టి రామకృష్ణ, భూషణం, కారుమూరి సత్యనారాయణ మూర్తి టిడిపి నాయకులు గండి భూషణం,వివిధ మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ....

## సంక్రాంతి నాటికి శంకుస్థాపన చేసిన పనులన్ని పూర్తి....

## మత్స్యపురి పల్లె పండగలో రూ 37 లక్షలతో 7 సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం:**
పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ 37 లక్షలతో 7 సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే అంజిబాబు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మత్స్యపురి పంచాయతీ కార్యాలయం వద్ద రూ 5 లక్షలతో 650 మీటర్ల సీసీ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ నుంచి బంధుల పేతురు ఇంటి వరకు రూ 3 లక్షలతో 40 మీటర్ల సీసీ రోడ్డు, పశువుల ఆసుపత్రి నుంచి చౌదుల హరీష్ ఇంటి వరకు రూ 6 లక్షలతో 75 మీటర్ల సీసీ రోడ్డు, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చౌదుల వినాయక ఇంటి వరకు రూ 3 లక్షలతో 35 మీటర్ల సీసీ రోడ్డు, గణేశుల రామాంజనేయులు ఇంటి నుంచి దైవాల శ్రీరాముల ఇంటి వరకు రూ 10 లక్షలతో 131 మీటర్ల సీసీ రోడ్డు, చౌధుల రత్తయ్య ఇంటి నుంచి పిప్పల్ల నాగేశ్వర్రావు ఇంటి వరకు రూ 5 లక్షలతో 60 మీటర్ల సీసీ రోడ్డు, జల్లి నాగేశ్వర్రావు ఇంటి నుంచి జి ఆనంద రాజు ఇంటి వరకు రూ 5 లక్షలతో 70 మీటర్ల సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేసి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్ల నిర్మాణంతోనే పల్లెలు ప్రగతి పథంలో నడుస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దుర్గాభవాని, విజయలక్ష్మి, సర్పంచ్ శాంతిప్రియ, వీరవల్లి చంద్రశేఖర్, వీరవల్లి శ్రీను, పిప్పళ్ల నాని, జవ్వాది బాలాజీ, జవ్వాది భాస్కర్, కనకయ్య, గండి భూషణం, కారుమూరి సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**అక్షరవిజేత, శ్రీశైలం:**
లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష
అభిషేకాన్నిదనిర్వహించింది.సాక్షిగణపతిస్వామివారికిపంచామృతాలతోనూ,పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.



## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

## ప్రిన్సిపల్ డి ఆర్ ఎం శ్రీనివాసులు...

**రాయదుర్గం అక్షర విజేత**
. రాయదుర్గం టౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అక్టోబర్ 22న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి ఆర్ ఎం శ్రీనివాసులు తెలిపారు.టాటా ఎలక్ట్రానిక్, బిజినెస్ డెవలప్‌మెంట్ కోజెంట్ సర్వీస్. ఎగ్జిక్యూటివ్ టెక్నిషియన్, క్వాలిటీ, ప్రొడక్షన్ అండ్ మెయిన్‌టనెన్స్ విభాగాల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులని స్పష్టం చేశారు. అక్టోబర్ 22 న తేదీన మంగళవారం ఉదయం 9 గంటలకు ఏ బ్రాంచ్లలోనను. పూర్తి చేసిన వారు సర్టిఫికెట్ తో జిరాక్సతో హాజరుకావాలని పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ తెలిపారు పూర్తి వివరాలకు క్రింది నెంబర్ కు కాల్ చేయండి 9182920381




## వైన్ షాప్లకు పూర్వా వైభవం...

## భీమవరంలో 40 దుకాణాలకు ముగిసిన లాటరీ....



**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 40 దుకాణా లకు మద్యం షాపుల లాటరీ ప్రక్రియ ముగిసింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులమీదుగా ఈ లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. భీమవరం స్టేషన్ పరిధిలోని మొత్తం 40 మద్యం దుకాణా లకు గాను 1287 మంది దర ఖాస్తు చేసుకున్నారు. వీటి లో లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈనెల 16 నుంచి షాపులను ప్రారంభించాల్సి ఉంటుంది.

## పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బీమవరపుకోట

## గ్రామపంచాయతీలో సిమెంటు రోడ్డులకు శంకుస్థాపన....ద



**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం లో పల్లె పండుగ వార్షికోత్సవ సందర్భంగా ఉపాధి హామి నిధులతో బీమవరపు కోట గ్రామపంచాయతీలో 15లక్షలు రూపాయలు అంచనా విలువతో సిమెంట్ రోడ్డుల నిర్మాణమునకు శంకుస్థాపన బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి వెంకటనారాయణ, ఏపీవో రాజగోపాల్, బీమవరపుకోట , గ్రామ పంచాయతీల సెక్రెటరీలు,ఆ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కె.కొట్టం, యల్ డి పేట గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.....

## మండల వ్యవసాయ శాఖ అధికారి శేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లోపొలం పిలుస్తుంది కే కొట్టం మరియు ఎల్డీపేట గ్రామలలో బుధవారం నిర్వహించడం జరిగింది, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ధాన్యం కనుగలు కేంద్రాల ద్వారా రైతుకు నచ్చిన మిల్లర్కు అమ్ముకునే సౌకర్యం ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం అందుబాటులో రూపకల్పన చేసింది, మరియు వ్యవసాయ పనిముట్లు అనగా స్ప్రేయర్స్ ఇంజిన్స్ తార్పలెన్సు పైపులు కావలసిన రైతులు ముందుగా రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకున్నట్లయితే ముందుగా నమోదు చేసుకున్న వారికి పథకం వచ్చిన వెంటనే ఇవ్వడం జరుగుతుంది, అలాగే గ్రామసభ అనంతరం, వరి పంటను పరిశీలించి ప్రస్తుతం పొడ తెగులు కాండం కుళ్ళు ఆకు ముడత, దోమ ఉందని గ్రహించి దానికి నివారణ చర్యలు కోసం క్రిమిసంహారక మందులు తెలపడం జరిగింది, అలాగే సేంద్రియ పద్ధతిలో కే కొట్టాం గ్రామం నందు సప్త పరిణి ద్రావకం తయారు చేయించడం జరిగింది ఇది వరి పంటకు పిచికారి చేసుకున్నట్లయితే పొడ తెగులు దోమ కాండంకులు నివారించవచ్చని వ్యవసాయ అధికారి తెలియజేశారు, అలాగే పట్టు పరిశ్రమ శాఖ నందు పట్టుపురుగుల షెడ్డు నిర్మాణ చేసుకునే రైతులకు ఆరు లక్షల రూపాయలు పూర్తి రాయితీపై అందుబాటులో ఉందని తెలియజేశారు, తాండవ ఇరిగేషన్ ఏఈ గారికి తాండవ నది నుంచి కొట్టం పొలాలకు వచ్చే కాలువలు గ్రోయిన్స్ రిపేర్ వర్క్ లు వెంటనే చేయించాలని రైతులు విన్నవించుకోవడం జరిగింది, పొలం పిలుస్తుంది కార్యక్రమానికి మాజీ సర్పంచ్ చిటికెల సత్యనారాయణ గారు, ఎల్ డి పేట నుంచి పెనుముచ్చు నాగేశ్వరరావు, కీర్తి భాస్కర చంద్ర, బొంగు దొరయ్య మరియు





రెండు గ్రామాల రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది హార్టికల్చర్ అసిస్టెంట్ అపర్ణ పాల్గొన్నారు.

# ముగిసిన తపాల వారోత్సవాలు...

## 12 మంది ఉత్తమ పోస్ట్ మెన్, 4 గురు అధికారులకు సత్కారాలు...

**అక్షరవిజేత,భీమవరం :**
పోస్ట్ మెన్ సేవలు అద్వితీ యమని, తపాల శాఖలో పోస్ట్ మెన్ పాత్ర కీలకమని మున్సి పల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత తపాల శాఖ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ శతాబ్దాల కాలం నాడు వ్యవస్తికరించబడిన తపాల శాఖ లక్ష 54 వేల పోస్ట్ పీస్ లలో లక్షలాది మంది దేశ వ్యాప్తంగా ఉద్యోగాలతో బాసిల్లుతుందని అన్నారు. హెడ్ పోస్ట్ మాస్టర్ పీ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ శాఖలలో పోస్టల్ శాఖ చాలా కీలకమని, అవినీతికి చోటులేని ఈ శాఖలో పోస్ట్ మెన్లు సేవలు ముఖ్యమైనవని, ప్రభుత్వ కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పోస్ట్ మెన్ కోసం ఎదురుచూసే కాలం ప్రస్తుతం లేదని, సెల్ ఫోన్స్, వెబ్ సైట్లు వచ్చిన తరువాత పోస్ట్ మెన్ విలువలు తెలియడం లేదన్నారు. 4 గురు పోస్టల్ ఉద్యోగులను, 12 మంది ఉత్తమ పోస్ట్ మెన్లను సత్కరించామని, వివిధ పోటీల్లో గెలుపొందిన 31 మంది విద్యార్థులకు బహుమతులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో


పోస్టల్ సుపరింటెండెంట్ సిహెచ్ చంద్రమోహన్, ఎల్ఎస్ సత్యనారాయణ, లెనిన్ బాబు, అరసవల్లి సుబ్రమణ్యం, ఇందుకూరి ప్రసాద్ రాజు, పెండ్యాల సరిత, శైలజ, సంధ్యారాణి, పోస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పల్లె లలో అభివృద్ధి ...శాసన సభ్యురాలు యనమల దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**
పల్లె పులకరించింది.కొత్త సొగసులద్దుకుంటున్న పల్లెలు అభివృద్ధి ప్రదాయిని యనమల దివ్యమ్మ ఆగమనంతో మురిసిపోయాయి.నీ గెలుపు ప్రగతికి మలుపు అంటూ ఎదురెళ్లి స్వాగతం పలికాయి.గత పాలకుల నిర్వాకంతో కుదేలయిన పంచాయితీ వ్యవస్థకు జవసత్వాలు అందిస్తున్న ఓ దివ్యమ్మ నిజమైన ప్రజా ప్రతినిధిగా నిలిచావు.నేటి యువ నాయకత్వానికి ఆదర్శప్రాయమవుతున్నావు.గెలిచిన 120 రోజుల్లోనే పల్లె పల్లె అభివృద్ధి బాటలు నేర్చుకుంటున్నాయంటూ పల్లె పండుగ ప్రగతికి అండా జాతరనుసంబరంగా జరుపుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు



తుని నియోజకవర్గంలో పల్లె పండుగ... ప్రగతికి అండా నినాదం మార్మోగుతుంది.ఎమ్మెల్యే యనమల దివ్య నేతృత్వంలో అభివృద్ధి పనులు దౌడు పట్టాయి.ఇవాళ తొండంగి మండలంలో పల్లె పండుగ ప్రగతికి అండా జాతర అట్టహాసంగా జరిగింది.మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన శృంగవృక్షం,పాత చోడిపిల్లిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య, సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి విచ్చేశారు.తొలుతశృంగవృక్షం విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామస్తులు



ఘన స్వాగతం పలికారు.అనంతరం 15 లక్షల రూపాయలతో ప్రతిపాదించిన సిమెంట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు.స్థానిక నాయకులు దూలం అప్పారావు, దూలం సుబ్బారావు,జువ్వల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాత చోడిపల్లిపేట వెళ్ళిన ఎమ్మెల్యే యనమల దివ్య కు కోన ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అడుగడుగునానీరాజనాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం 8లక్షల రూపాయలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.తుని నియోజకవర్గంలో గ్రామీణాభివృద్ధికి బాటలు పరుస్తున్నామని ఎన్ఆర్జీఎస్ నిధులు గ్రామగ్రామాన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.అదేవిధంగా ఎవీ నగరంలో రక్షిత మంచినీటి పథకాన్ని సీనియర్ నాయకులు యనమల రాజేష్,యనమల రాజేష్ లతో ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రజలకు శ్రేష్ఠమైన త్రాగునీరు అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలోకొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు, కాలిబోయిన చంద్రరావు,చందక చిన అప్పారావు, చొక్కా మహంకాళి,యాదాల రామకృష్ణ, బంటుపల్లి అన్వేష్, దూలం మురళి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పల్లె పండుగ ఎంపీడీవో దాసా నాయక్

**అక్షర విజేత డి హిరేహల్** అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ పరిధిలోని మల్లికేతి కుడ్లూరు గ్రామ పంచాయతీలో ఎంపీడీవో దాసా నాయక్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడంలో పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు టిడిపి మండల కన్వీనర్ హనుమంత రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాస నాయక్ మండల అధికారులు. మండల కన్వీనర్ హనుమంత రెడ్డి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాదన హాల్ బ్రిడ్జిని సందర్శించిన తహసిల్దార్ అనిల్ కుమార్





**అక్షర విజేత డి హిరేహల్**
అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి ఐఏఎస్ వినోద్ కుమార్ మరియు కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు డి హిరేహల్ మండల పరిధిలోని సోమలాపురం గంగమ్మ వంక బాదనహల్ హగిరి బ్రిడ్జిని తహసిల్దార్ అనిల్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. నదులు కాలువలు దాటే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## నిఘంటువులతోనే సంపూర్ణ విద్యకు మార్గ దర్శకం .. రాజేష్...!

**అక్షరవిజేత,భీమవరం :**
నిఘంటువులతోనే సంపూర్ణ విద్యకు మార్గ దర్శకమని లయన్స్ క్లబ్ జోన్ మాజీ చైర్మన్ నందమూరి రాజేష్ అన్నారు. భీమవరం వీరమ్మ పార్క్ ఆవరణలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ నిఘంటువుల దినోత్సవాన్ని నిర్వహించారు. రాజేష్ మాట్లాడుతూ నిఘంటువు అనేది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ నిర్దిష్ట భాషల నిఘంటువు నుండి లెక్సెమ్ల జాబితా , తరచుగా అక్షర క్రమంలో అమర్చబడి ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి నిఘంటువులను అందించారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, వారణాసి రాధాకృష్ణ, శ్రీ విద్యా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి భవానీ, మండపల్లి ఈశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు..



## తాంబూలాలు ఇచ్చేసాం తన్నుకు చావండి

### "పోటా పోటీగా ఎదురెదురుగా" "రెండు మద్యం షాపులు ప్రారంభం "

### "ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న ప్రజలు"

**అక్షర విజేత గోపాలపట్నం::**
రాష్ట్రంలో నూతన మద్యం పాలసీతో మద్యం విక్రయాలు ప్రారంభమయ్యాయి,గత ప్రభుత్వ హాయములో అధికరేట్లతో నాణ్యతలేని మద్యాన్ని విక్రయించారన్న అభిప్రాయం మందుబాబుల మది లొ నిక్షిప్తమై ఉంది, కొత్త ప్రభుత్వం వచ్చింది నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన దరలకు విక్రయిస్తుందనె అభిప్రాయం తొ ఉన్నారు,కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపులు ప్రారంభం అయిన రోజె గొడవలు ప్రారంభం అయినాయి,ఒకె వార్డులొ ఒకే ప్రాంతంలో ఎదురెదురుగా పోటాపోటీగా షాపు లను ప్రారంభించారు,దీంతొ రెండు వర్గాల మద్యా వాగ్వివాదం చోటుచేసుకుంది, ఆశ్చర్యం ఏమిటంటే రెండు వర్గాలు ఒకే పార్టీకి చెందిన వారు కావటం విశేషం,వివరాలలోకి వెలితె గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 89వ వార్డు పరిది అండర్ పాస్ వె వద్ద గత పదిహేను సంవత్సరాలు గా ఒకే షాపులొ మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారు,అయితె నూతన మద్యం షాపులు ప్రారంభం అయిన నేపథ్యంలో ఈప్రాంతంలో మద్యం షాపు కు అనుమతి లభించడంతో బుధవారం ఉదయం పాత మద్యం సాపులొ కాకుండా ఈ షాపుకు ఎదురుగా మరొ షాపు యజమాని తొ మాట్లాడి అద్దె ప్రాతిపదికన మాట్లాడుకుని మద్యం విక్రయాలు ప్రారభించేందుకు సంసిద్ధమయ్యారు,ఇదిలావుండగా పాత షాపులొ కూడా సాయంత్రానికి మరొ షాపు ను ప్రారంభిస్తూ సరుకును దించి విక్రయాలు ప్రారంభించడం తొ ఇరు వర్గాల మద్య వాగ్వివాదం చోటుచేసుకుంది, ఒకానొక దశలో ఒక వర్గం వారు మరొ వర్గంపై బెదిరింపు లకు పాల్పడటం చర్చనియాంసమయింది,మాకు ఈ ప్రాంతంలో షాపు పెట్టుకునె అవకాశం వచ్చింది మీరెలా దుకాణం పెట్టి విక్రయాలు ప్రారంభిస్తారంటూ ఇరు వర్గాల వారూ మాటా మాటా అనుకోవడంతొ ఆశ్చర్య పోవడం ఈ ప్రాంతం వాసుల వంతయింది,మందు బాబులు మాత్రం సమయం ఆదా అవుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తూ తమ అమ్మకాలు పెంచు కునేందుకు ధరలు తగ్గిస్తారంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు, ఎక్సయిజ్ వాల్లు మాత్రం చోద్యం చూస్తున్నారు, తాంబూలాలు ఇచ్చేసాం తన్నుకు చావండి అంటున్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ వారి ఊరేగింపు.

## ఊరేగింపులో పాల్గొన్న రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు.

**అక్షర విజేత ,గోకవరం.**

గోకవరం దేవిచౌక్ లో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారి 22 వ నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, బుధవారం సాయంత్రం కనకదుర్గమ్మ వారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించి రథాన్ని లాగారు. మీరమిట్లు కొలిపే లైటింగ్, బాణసంచా కాల్పులతో కోలాటంగా, కనుల పండుగగా అమ్మవారి ఊరేగింపు సాగింది. అడుగడుగునా మహిళలు, భక్తులు హారతులు పట్టి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా గరగర, గుర్రాల డాన్స్, బజరంగబలి, కేరళ డ్రమ్స్, లేడీ తీన్మార్, కోయ డాన్స్, డీజే, బ్యాండ్ మేళం తదితర సంస్కృతిక కార్యకలాపాలు అలరించాయి. రేపు ఉదయం 5 గంటల వరకు అమ్మవారు ఊరేగింపు ఎంతో వైభంగ సాగుతుందని, చిట్టి చివర బావోజీ పేట గ్రామం వద్ద కాలువలలో అమ్మవారిని నిమగ్నం చేయడం జరుగుతుందని, అమ్మవారి సేవకులు తెలిపారు. సీఐ సత్య కిషోర్, ఎస్ఐ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా



పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, దేవిచౌక్ కనకదుర్గ అమ్మవారి సేవకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

# తప్పుడు విద్యుత్ బిల్లులపై వెంటనే విచారణ జరిపించాలి .....

## దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులుగంటా.సుందర కుమార్ డిమాండ్...

**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం 13వ వార్డు యర్రం శెట్టి వారి వీధి శివారు బేతని పేటకు చెందిన గంటా.మేరి సుందరిబాయి (రిటైర్డ్ టీచర్) నివాసంలో లేకపోయినా గత రెండు నెలలుగా రూ 8 వేలు బిల్లులు రావడం దారుణమని, ఈ బిల్లులపై ఎలక్ట్రిసిటీ అధికారులు వెంటనే న్యాయ విచారణ జరిపించాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్ డిమాండ్ చేశారు. సర్వీస్ నెంబర్ 23452 గల ఇంటి కరెంట్ మీటర్ పై వచ్చిన తప్పుడు బిల్లులపై ఎలక్ట్రిసిటీ ఏఈ, డీఈలు సమాధానం చెప్పాలని, ఈ బిల్లులపై ఆగష్టు నెలలో కూడా ఇండస్ట్రియల్ ఏరియాలోని ఏఈ, డీఈ లకు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని, ఇటువంటి తప్పుడు బిల్లులు



# వాహనదారులు, త్రిబుల్ రైడింగ్, ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదు

## అర్బన్ సీఐ రమేష్

**అక్షర విజేత చిలకలూరిపేట**

ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనదారులు, విద్యార్థులు, త్రిబుల్ రైడింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్, చేయరాదని చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ వాహనదారులను హెచ్చరించారు. బుధవారం చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్, నరసరావుపేట సెంటర్,చౌత్ర సెంటర్, విజయ బ్యాంక్ వద్ద ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులకు వాహనదారులకు తెలియజేశారు. అలాగే సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడప రాదని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధించడం జరుగుతుందని అర్బన్ సీఐ రమేష్ వాహనదారులకు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ రోడ్డుపై కి వస్తున్నా వ్యాపారులకు, తోపుడుబండ్లను, దూరంగా ఉంచుకోమని అలాకాకుండా రోడ్డుపై ఉంచితే ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులకు,నడిచి వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని,తోపుడు బళ్ళు



రోడ్డుపైకి రాకుండా చూసుకోవాలి అని వ్యాపారస్తులకు, తోపుడు బండ్లు పెట్టుకునే వాళ్ల ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించకుండా, చూసుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అర్బన్ సీఐ రమేష్ హెచ్చరించారు.

# ప్రజల అపరిష్కృత సమస్యల పరిష్కార వేదిక జనవాణి

## జనవాణితో బాధితులకు భరోసా జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

### యలమంచలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌తో కలసి వినతులు స్వీకరించిన బాలాజి

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట:ప్రజల కష్టాలను తీర్చటానికి , వారి అపరిష్కృత సమస్యల పరిష్కార వేదికగా జనవాణి నిలిచిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం బాలాజి జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో యలమంచలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌తో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నేతల దాష్టీకాలకు బలైన బాధితులు, పార్టీ భూ బకాసురుల కాటుకు విలవిలలాడిన సామాన్యులు పలువురు బాధితులు వచ్చి తమ సమస్యలను అందించారు. ,. అయిదేళ్ళపాటు నోరెత్తలేక, కళ్లెదుటే నాటి పాలకులు చేసిన అరాచకాలను పంటి బిగువున ఓర్చుకున్న రాష్ట్ర ప్రజలు ధైర్యంగా ముందుకొచ్చి తమకు జరిగిన అన్యాయాలను ఏకరవు పెట్టారు. క్రమపద్ధతిలో ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకొని వచ్చిన వారి సమస్యలను సావధానంగా వింటూ వారిలో భరోసా కల్పించారు.ప్రజలకు.. అధికారులకు వారధిలా జనవాణి..ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ ఎవర్ని కదిలించినా గత అయిదేళ్లుగా జరిగిన దాడులు, దాష్టీకాలు, వైసీపీ పాలకుల పాపాలు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో తమకు జరిగిన అన్యాయం పై న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియక, న్యాయం జరగక అనేక మంది బాధితులు జనవాణికి ఫిర్యాదు చేస్తున్నారని వెల్లడించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ సాగించిన అరాచకాలు ఫిర్యాదుల రూపంలో వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతనిధులు ప్రజలకు దూరంగా మసలే వారని, వారిని కలవడానికి సైతం ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యేవారని వెల్లడించారు.అనేక సమస్యలకు పరిష్కారం దొరకక మధ్య వర్తులను ఆశ్రయించే వారని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉండగా ఇందుకు విభిన్నంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు వ్యవహరించారని, అందుకే వారు ప్రజాదరణ కోల్పోయారని చెప్పారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనల నుంచి ఉదయించిన జనవాణి... ప్రజల సమస్యలకు చక్కటి పరిష్కార వేదిక అని వెల్లడించారు.



# ఈరోజే వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**రామసముద్రం.అక్టోబర్ 16 అక్షర విజేత.**

రామసముద్రం మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘ నాయకులు పెద్దలు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభిషేకాలు నిర్వహించి వాల్మీకి మహర్షి విగ్రహం చెక్పోస్ట్ కూడా లేనందు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అన్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వాల్మీకి సోదరులు కుల సంఘ పెద్దలు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.



# సీపీఐ శాఖా సమావేశాలను వేగవంతం చేయండి.

## భారత కమ్యూనిస్టు పార్టీ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల్లోనూ పట్టణ గ్రామీణ శాఖల సమావేశాలు వేగవంతంగా నిర్వహించాలని, అక్టోబరు నెలా ఖరుకు అన్ని నియోజకవర్గాల శాఖల సమావేశాలు పూర్తిచేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26వ తేదీకి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని నియోజకవర్గాల్లోని పట్టణాల్లో గ్రామీణ శాఖలలో అన్ని శాఖల సమావేశాలు నిర్వహించి పూర్తిచేయాలని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ మనదేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను చేరదీసి వారి హక్కుల కోసం పోరాడిందని ఆనాడు సమాజంలోని కుల మత వర్గాల అంతరాలను జమీందారీ జాగిర్దారి వ్యవస్థలను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య పెత్తందారులు రైతాంగం పై చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టాలని కార్మికులకు కష్టజీవులకు శ్రమకు తగ్గ ఫలితం సాధించడం కోసం పోరాటం సాగించి విజయం సాధించిందని ఆయన అన్నారు. దొరల పంచన బడి జీవితమంతా జీతగాడి జీవితాన్ని అనుభవిస్తున్న పేద ప్రజలకు అండగా నిలబడి వారి జీవితాలలో వెలుగును నింపిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూములను సెంటు కుంటాలేని పేద రైతాంగానికి పంచిందని ఆయన తెలిపారు. బ్యాంకుల జాతీయ కరణ రాజభరణాల రద్దు, భూమిలేని నిరుపేదలకు భూముల పంపిణీ చేయాలని పోరాడి విజయం సాధించిందన్నారు. అనేక వర్గాల కార్మికుల సమస్యలపై వారి కండగా నిలబడి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం బడుగు జీవుల విముక్తి కోసం జరిగిన అనేక పోరాటాలలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు సైతం చేశారన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని తీవ్రతరం చేసిందని మైనారిటీ ప్రజల భద్రతకు తీరని హాని జరుగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని ప్రత్యేక హోదా ఇస్తానని ప్రజలను నమ్మించి వంచన చేసిందని ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల వూబి లోకి నెట్టిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రత్యేక హోదా విభజన హామీలు సాధించుటలో గత ప్రభుత్వాలు తీవ్రంగా వైఫల్యం చెందాయని అరకొర హామీలతో కేంద్రానికి సాగిలపడి కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరుబాటలో పయనిస్తుందని అధికారంలో ఉన్నా లేకపోయినా బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచటమే ప్రధాన ధ్యేయమని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ కార్యదర్శి ఎన్ సుబ్బాయమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరు బాబురావు, ఎ ఐ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి సిహెచ్ నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, నాయకులు కందిమళ్ళ వెంకటేశ్వర్లు, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలకు పండుగ తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం...

**అక్షరవిజేత,అత్తి:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న "పల్లె పండుగ %-% పంచాయతీ వారో త్సవాలలో" భాగంగా అత్తిలి మండలం, ఊరదాళ్ళ పాలెం గ్రామంలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తో కలిసి గ్రామంలో రూ. 1 కోటి 10 లక్షల ఎం.జి.ఎన్. ఆర్.ఇ.జి ఎస్ నిధులతో నూతనంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరి గింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్క రించాలని సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేయడ మైనది. ముఖ్యంగా గత ప్రభు త్వ హయాంలో కుదేలైన గ్రామీ ణ వ్యవస్థకు మళ్లీ పునర్జీవం కల్పించేందుకు సిఎం చంద్ర బాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూట మి ప్రభుత్వం కంకణం కట్టు కుంది. ఈ మేరకు గ్రామాలలో రోడ్లు, తాగునీరు, సాగునీరు, పారిశుధ్య సమస్యలు పరిష్క రించేందుకు ఈ పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహి స్తోంది.



## పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం అమలు చేయాలి...

### గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశానిర్దేశం...

**అక్షరవిజేత,అమలాపురం:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని.డిమాండ్ సప్లైలకు కనుగు ణంగా ఎటువంటి అపోహలు. ప్రతికూల వార్తలకు తావు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ గనులు భూగర్భ శాఖ, ప్రాహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు సూచించారు. మంగళవారం అమరావతి నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూతన ఉచిత ఇసుక నిర్వహణ విధానం అమలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లకు, జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా జిల్లాల వారీగా ఇసుక రీచుల్లో ఇసుక లభ్యత, ఏజెన్సీల ఎంపిక, ఆఫ్లైన్ ఆన్లైన్ బుకింగ్, ఇసుక త్రవ్వకాలు, స్టాండర్డ్ ఆఫ్ ప్రొపీజర్ విధానం, శిక్షణ కార్యక్రమాలు, స్టాక్ యార్డుల్లో ఇసుక లభ్యత, మానవ వనరులను సిద్ధం చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో భవన నిర్మాణ రంగాలకు అవసరమైన ఇసుక సరఫరా చేసేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఓపెన్ రీచులలో ఇసుక పూర్తిస్థాయిలో తవ్వకాల నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నదుల్లో నీటి ప్రవాహం తగ్గే అవకాశం ఉన్నచోట్ల స్టాక్ యార్డులను ఓపెన్ రీచ్ లను అందుబాటులోకి తేవాలని సూచించారు. జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని పగడ్బందీగా జిల్లా స్థాయి ఇసుకకమిటీ పరివే క్షణలో నిర్వహించాలని ఆదేశించారు. మొబైల్ అప్లికేషన్ వాహనాల కేటాయింపు, ఆఫ్ లైన్ కేటాయింపులు సమగ్రంగా చేపడుతూ వాహనాల కేటాయింపు, ఇసుక లోడింగ్ తరలింపులో ఎటువంటి జాప్యాలకు ఆస్కారం లేకుండా చూడాల్సిన



బాధ్యత అధికారులపై ఉందన్నారు. వినియోగదారుల లొకేషన్లో క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ పేమెంట్లు, పిఓఎస్ ప్రింటింగ్, ఆఫ్ లైన్ అండ్ ఆన్లైన్ బుకింగ్ సమగ్రంగా చేపట్టాలన్నారు. బల్క్ ఇసుక కేటాయింపులపై జిల్లా జాయింట్ కలెక్టర్లు ఆప్రూవల్ పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. రోజువారి సప్లైకి అనుగుణంగా డిమాండ్ ఉండేలా బుకింగ్ పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలన్నారు. నీటి ప్రవాహం తగ్గినతర్వాత త్వరలో ప్రారం భించే రీచులకు సంబంధించి బోట్ మెన్ సొసైటీలు ఏజెన్సీ లను నియమించుకోవాలని సూచించారు. భవన నిర్మాణ రంగానికి ఎటువంటి కొరత లేకుండా ఉచిత ఇసుక నిర్వహణ విధానం ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఇసుక రీచులలో నీటి ప్రవాహం ఉందని త్వరలో తగ్గుతుందని ఈ లోపుగా ఈ ఇసుక ర్యాంపుల్లో తవ్వకాలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఈతకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభ

### -మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలోని

## పలు వివరాలను ప్రజలకు వివరించిన ఎపిఓ కవిత

**16-అక్టోబర్-2024 అక్షర విజేత రావులపాలెం**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో.ఉపాధి హామీ పనులపై గ్రామ సభ నిర్వాహణ మండలం పరిధిలోని ఈతకోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నాడు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరగనున్న అభివృద్ధి పనులపై మండల ఎపీఓ కవిత అధ్యక్షతనతో గ్రామ సభ నిర్వహించారు సభ ద్వారా గ్రామంలో




అనేక చోట్ల చిన్న పంట బోదెలు పలు పనులు సుమారు 75 పనులను గుర్తించినట్లు ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా కవిత మాట్లాడుతు కేంద్రప్రభుత్వం యొక్క జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎవరైనా పనులు చేయటకు కార్డులు పొందుటకు సంభందించిన పత్రాలను పీల్డ్ అసిస్టెంట్లుకు అందజేయ్యాలన్నారు ఉపాధి నిమిత్తం పనులకు హాజరైన వారు తమ తమ పనులను సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు పని చేస్తున్న ప్రదేశంలో ఉపాధి కూలీ మరణిస్తే యాభై వేలు ఇచ్చేవారన్నారు ఆధార్ కార్డులు పట్టుకెళ్లి



సచివాలయంలో ఎన్ రోల్మెంట్ చేయించుకుంటే ఎవరైన హఠాత్తుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు అందజేస్తారని ఆమె ఉపాధి హామీ పలు వివరాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బొరుసు సీతారత్నం. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ.బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతువీరగోవిందరావు.తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి ).టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాము. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు(రాము.గ్రామ కమిటీ అధ్యక్షులు గంద్రోతు సత్తిబాబు.గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు జనిపిరెడ్డి వెంకటేశ్వరరావు.నాగిరెడ్డి లక్ష్మీనారాయణ.మార్గాన భాగ్యలక్ష్మి. మానే ప్రసాద్.రైతులు శిరిగినీడి గోవిందు. నరాలశెట్టి రామకృష్ణ. కోలపల్లి శ్రీనివాస్.ఫీల్డ్ అసిస్టెంట్ గెద్దం వెంకటేశ్వరరావు ఉపాధి కూలీలు.సచివాలయం ఉద్యోగులు సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

### మాలలు అందరూ ఐక్యతగా పోరాడాలి... మీసాల జయరాజు రాజు (ఆర్మీ రాజు)...

### పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప...డా .బి ఆర్.అంబేద్కర్...

**అక్షరవిజేతభీమవరం:**
మన మాలలు అందరూ కూడా ఒక విషయంలో పొరపాటు పడుతున్నాం. అదేంటంటే మనల్ని జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారని కొంతమంది చంద్రబాబు నాయుడు మోసం చేశారని కొంతమంది కేంద్ర ప్రభుత్వం అయిన టువంటి బిజెపి మోసం చేసిందని కొంతమంది అనుకుంటున్నాం ఈ విషయంలో మన ఆలోచన 100% తప్పు మనల్ని మోసం చేసింది ఎవరంటే మనమా లలో కొంతమంది నాయకులు మీకు మేమున్నాం అని చెప్పి మనతో ఓట్లు వేయించుకుని మనతో జేజేలు కొట్టించుకుని అగ్రకుల నాయకుల ముందు పార్టీల ముందు ఈ రాష్ట్రం లోనే మాలలు అందరూ మా పక్షాన ఉన్నారని షో చేసుకొని ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా హెూంమంతులుగా ఎమ్మెల్సీలు గా మండల చైర్మన్ గా పదవులు పొంది మనపై దాడులు జరుగుతుంటే మన అన్నదమ్ములు అన్యాయంగా హత్యలు చేయబడుతుంటే మన జాతిని మనకు ఉన్నటువంటి హక్కులను కాలరాసే విధంగా మన జాతిలో ఏ ఒక్కరు కూడా రాజకీయ రంగంలో గానీ వ్యాపార రంగంలో గానీ వైద్యరంగంలో గాని చివరికి ఉన్నత చదువులు చదువు కునే అవకాశం కూడా లేకుండా సుప్రీంకోర్టు తీర్పుని ఇస్తే వాళ్లకి ఏమీ కానట్టు ఈ విషయానికి వాళ్లకి ఎలాంటి సంబంధం లేనట్టు అసలు మాలలకు వాళ్లకి ఎలాంటి సంబంధం లేనట్టు వాళ్ల ఇళ్లల్లో కూర్చుని చూస్తూ ఉన్నటువంటి మన నాయకులు మనకు అన్యాయం చేశారు అసలు మనం ప్రశ్నించాల్సి ఉంది అంటే అది ముందుగా మన నాయకుల్ని అని నామాల సోదరులందరికీ కూడా తెలియజేస్తున్నాను జై భీమ్ జై మాల జై జై మాల

## రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు

## తహశీల్దార్ జి సత్యనారాయణ

**అక్షరవిజేత, పాయకరావుపేట.**
మండలంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో ఈ నెల 17 నుంచి నవంబరు 16 వరకూ రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తామని తహశీల్దార్ జి సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... మండలంలో 16 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని, ఈ గ్రామాల్లో ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయాల వద్ద ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకూ గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది రైతుల భూములను రీ సర్వే చేసే క్రమంలో ఏమైనా ఇబ్బందులు, పొరపాట్లు జరిగితే సంబంధిత రైతులు ఈ గ్రామ సభల్లో ధరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ అర్జీలను పరిశీలించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సత్యనారాయణ తెలియజేశారు.



#### పాయకరావుపేటలో సందడిగా ప్రారంభమైన కొత్త

## ప్రైవేటు మద్యం షాపులు

**అక్షరవిజేత,పాయకరావుపేట.**
రాష్ట్ర ప్రభుత్వం లాటరీ విధానంలో కొత్తగా ఎంపిక చేసిన ప్రైవేటు మద్యం షాపులు పాయకరావుపేట పట్టణంలో బుధవారం సందడిగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని ఎస్ రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు ప్రభుత్వం కేటాయించిన 18 వైన్ షాపులకు ప్రైహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సోమవారం అనకాపల్లిలో లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ లాటరీలో కందుల సాయినాద్, గజ్జి లోవరాజు, అంకం సురేష్, పిన్నమరాజు రవి వర్మ, చింతల శేఖర్, బరతం అనూష, వి సత్యనారాయణ, గొంతిన అనిల్ బాబు, పత్రపల్లి శ్రీనివాస్, షేక్ జాన్ మియా, కల్లేపల్లి వరహాలరాజు, లాలం కార్తీక్ కుమార్, గొరిపత్తుల నరేష్, కొయిలాడ మోతీ లాల్, కొయిలాడ కమల చంద్ర వాసు, గుర్రం నానాజీ, గొర్లె పేరిశేషుబాబు, మహమ్మద్ సాధిక్ హుస్సేన్ లకు ఈ షాపులు దక్కాయి. ఈ వైన్ షాపులను దక్కించుకున్నవారిలో ఎక్కువ మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారే ఉన్నారు. వీరంతా స్థానికి రాజకీయ నాయకులు, మద్యం సిండికేట్ వ్యాపారుల సహకారంతో ఇక్కడ వైన్ షాపులు ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం పట్టణంలోని గౌతమ్ థియేటర్ ఎదురుగా ఉన్న కొత్త వైన్ షాపును నిర్వాహకులు ప్రారంభించారు. ఇక్కడ కొత్త మద్యం కోసం మందు బాబులు ఉదయం 10 గంటలు నుంచే పడిగాపులు కాశారు. మధ్యాహ్నం 12 గంటలకు మద్యం స్టాకు రావడంతో మద్యం కోసం ఒక్కసారిగా ఎగబడ్డారు. ఒక గంట ఓపిక పడితే మద్యం విక్రయాలు ప్రారంభిస్తామని వైన్ షాపు నిర్వాహకులు మందు బాబులకు సర్ది చెప్పారు. ఇదిలాఉండగా లాటరీలో ఈ వైన్ షాపులను దక్కించుకున్న కొంత మంది మద్యం వ్యాపారులు ఈ షాపులను ఏ ప్రాంతంలో ప్రారంభిస్తే వ్యాపారం బాగా జరుగుతుందా అని ఆరాలు తీస్తూ ఆలోచనలు చేస్తున్నారు.



